చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే అంబటిపై దాడి

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడి జరిగిందని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు విమర్శించారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని అంబటి నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అంబటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెడ్‌బుక్‌ను పెట్టి వారినే అడ్డుపెట్టుకుని దాడులు చేయిస్తున్నారని చూసి రాష్ట్ర ప్రజలంతా ఉలిక్కిపడ్డారన్నారు. ఇది కూటమి పతనానికి నాంది అని స్పష్టం చేశారు. చంద్రబాబుకు దేవుడిపై భక్తి, గౌరవం రెండు లేవని తెలిపోయిందన్నారు. ఎంపీ వైవీ సుబ్బారెడ్డి భార్య బైబిల్ పట్టుకున్నారని అంటున్నారని, ఏదైనా సభలకో, ఎక్కడైనా వెళ్లినప్పుడు వారు ఇష్టపట్టుకోవటం తప్పా అని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వం నినాదం నిలిచే భారతదేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయిపోయిందని, ఆ హోరెన్ని వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదించాలని చూశారన్నారు. దీనిని ప్రజలతో పాటు భగవంతుడు కూడా చూశాడని కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు మూల్యం చెల్లించుకునే రోజు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జగన్మోహనరావు, పక్కన అంబటి, పార్టీ నేతలు

రాష్ట్రంలో నీచమైన పాలన

అంబటిని పరామర్శించిన లక్ష్మీపార్వతి

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): రాష్ట్రంలో నారా లోకేష్, చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లో నీచమైన పాలన కొనసాగిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం రాంబాబును పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేసే సంస్కృతి గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. పెట్రోల్ బాంబులు వేసి ఇళ్లను తగలబెట్టే దృశ్యాలను సినిమాల్లోనే చూసేవాళ్లం..కానీ ఇప్పుడు చంద్రబాబు పాలనలో చూస్తున్నామన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులు చూస్తుంటే ఎవరో ఒకరిని చంపేసే ఉద్దేశంతోనే చేసినట్లుగా ఉందన్నారు. రాష్ట్రానికి పట్టిన తండ్రి, కొడుకుల పీడ విరగడ కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

క్లుప్తంగా

'తులసి సీడ్స్' చేయూత

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు, అమరావతి రోడ్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం గత సంవత్సరం జూన్ మాసంలో తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు రూ.33 లక్షల వ్యయంతో 55 సీట్ల కెపాసిటీ కలిగిన బస్సును కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా విరాళంగా ఇచ్చారు. భద్రత కోసం మరో రూ.మూడు లక్షల ఖర్చుతో ఎఫ్ఐఏఎస్, ఎఫ్ఏపీఎస్ అగ్నిమాపక సిలిండర్లు, అత్యవసర ద్వారానికి అలారం తదితర ఏర్పాట్లు చేయించారు. తులసి రామచంద్ర ప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ చంద్ర ఆ బస్సును తిరిగి నర్సింగ్ కాలేజీ యాజమాన్యానికి శుక్రవారం అందజేశారు. ఏపీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేమూరి వసుంధర, సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఝూన్సీలక్ష్మీ బాయ్, సత్యనారాయణ బాయ్, వై.పద్మజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్లు ఎల్.శ్రీనివాస్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ లాజిస్టిక్స్‌కు ఏఐ ఊతం

లక్ష్మీపురం: పెద్ద స్థాయి లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఊతం అందిస్తోందని, ఇందులో అమెజాన్ సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సం ఏఐ సప్‌లై చైన్ మేనేజర్ తేజా భరత్ నెల్లూరి అన్నారు. గ్లోబల్ సప్లై చైన్ ఎలా పునఃనిర్మిస్తుందో, భవిష్యత్తులో ఇది ఎటువంటి ప్రభావం చూపబోతోందో తన అభిప్రాయాలను శుక్రవారం వెల్లడించారు. సంప్రదాయ వ్యవస్థలను ఏఐ మించిపోతుందన్నారు. ముందస్తు హెచ్చరికలు కంపెనీలకు రీరూటింగ్, రీషెడ్యూలింగ్, ఇన్వెంటరీ బ్యాలెన్సింగ్ లాంటి చర్యలు తీసుకునే అవకాశం కల్పిస్తాయన్నారు.

జీడీసీఎంఎస్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి

జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(జీడీసీఎంఎస్)ని అన్ని రంగాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక కన్నావారితోటలోని జీడీసీఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జీడీసీఎంఎస్ మహాజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్)ను లాభాల్లో నడిపించాలన్నారు. ముందుగా బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.10.10 కోట్లతో అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ డీసీఎంఎస్ ఆస్తుల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. డీసీఎంఎస్‌కు ప్రతి నెలా ఒక స్థిరమైన ఆదాయం లభించేందుకు ప్రణాళికలు రూపొందించి, భవిష్యత్‌లో ఉద్యోగుల జీతాలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. గుంటూరు నగరంలో ఒక కల్యాణమండపం నిర్మించనున్నట్లు వెల్లడించారు. 2025లో జిల్లాలోని 53 జీడీసీఎంఎస్ బ్రాంచీలు, పలు పీఏసీఎస్‌ల ద్వారా రూ.100.54 కోట్లు విలువైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, నోటు పుస్తకాలు, స్టేషనరీ, ప్రొవిజన్స్ తదితర వ్యాపారాలు చేసినట్లు పేర్కొన్నారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని 12 మండలాల్లో రూ.531.03 కోట్ల విలువ గల 2.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. బిజినెస్ మేనేజర్ హరిగోపాలం మాట్లాడారు.

ఏఎన్‌యూ దూరవిద్యలో నూతనంగా 5 ఎంబీఏ కోర్సులు

ఏఎన్‌యూ (పెదకాకాని): నూతన కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేయడంతోపాటు ఉపాధి అవకాశాలను విస్తరింపజేస్తాయని వర్సిటీ వీసీ ఆచార్య కె. గంగాధరరావు తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2026 క్యాలెండర్‌కు సంబంధించి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) ప్రోగ్రాంలో నూతనంగా ఐదు స్పెషలైజేషన్లకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) నుంచి అధికారిక అనుమతి లభించినట్లు సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సమకాలీన అవసరాలకు అనుగుణంగా కోర్సుల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు.

జెడ్పీలో నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు ఏవోలుగా ఉద్యోగోన్నతి

గుంటూరు ఎడ్యుకేషన్: జెడ్పీ కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు సీనియర్ అసిస్టెంట్లు పరిపాలనాధికారులుగా ఉద్యోగోన్నతి పొందారు. జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో వి.జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ సీహెచ్ కృష్ణ ఏవోలుగా ఉద్యోగోన్నతులు పొందిన కె.సురేష్‌బాబు, పాండురంగస్వామి, బి.శ్రీనివాసమూర్తి, వి.శ్రీనివాసరావు ఉద్యోగోన్నతి పత్రాలు అందజేశారు.

ఏజీపీగా నాగేంద్రబాబు

గుంటూరు లీగల్: గుంటూరులోని జూనియర్ సివిల్ కోర్టులలో ప్రభుత్వం తరపున సివిల్ కేసులను వాదించేందుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది మేత్ర నాగేంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం

గుంటూరు మెడికల్: గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం శుక్రవారం గుంటూరు నగరంలోని ఏపీఎన్జీజీవో సంఘ కార్యాలయంలో జరిగింది. ఏపీఎన్జీ జీవో గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా స్థాయి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు జిల్లా జేఏసీ నూతన కార్యవర్గ ఏర్పాటుపై చర్చించారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, ప్రభుత్వంతో సమన్వయంపై సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జేఏసీ ప్రధాన లక్ష్యమన్నారు. బసవలింగారావు, కళాధర్, గౌస్ రబ్బాని, కే పిచ్చయ్య, ఖలీద్, బాజీ, యశోద, పద్మజ, అంకమ్మరావు లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకై, సంఘ ఐక్యతతో జిల్లాలో శక్తివంతమైన జేఏసీ నిర్మాణానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

కొత్తపేటలో కార్డన్ సెర్చ్

పట్నంబజారు: నగరంలోని ఈస్ట్ సబ్‌డివిజన్ కొత్తపేట పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాద్రిపేటలో కార్డన్‌సెర్చ్ శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్‌అజీజ్, పలువురు సీఐలు, ఎస్సైలు తనిఖీల్లో పాల్గొన్నారు. ధ్రువపత్రాలు సరిగా లేని 51 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను సీజ్ చేసి కొత్తపేట పీఎస్‌కు తరలించారు. అనంతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.

జర్మనీలో ఉద్యోగావకాశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా పని చేసేందుకు ఆసక్తి గల నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు 'ఆన్‌లైన్ జర్మన్ లాంగ్వేజ్ అండ్ ట్రెనింగ్, ప్లేస్‌మెంట్స్ ప్రోగ్రామ్' కోసం దరఖాస్తు చేయాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సంబంధిత రంగంలో ఏడాదిపాటు పని చేసిన అనుభవం ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన 39 ఏళ్ల లోపు వయసు గల పురుష, మహిళా అభ్యర్థులలకు జర్మన్ భాషలో ఏఐ నుంచి బీ2 స్థాయి వరకు ఎనిమిది నెలల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ కల్పిస్తారని తెలిపారు. జర్మనీలో ఉద్యోగం పొందిన తరువాత నెలకు రూ.రెండు లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో రూ.30వేలు టీఎన్ఏఐ సంస్థకు చెల్లించాల్సి ఉంటుందని, జర్మనీలో ఉద్యోగంలో చేరిన తరువాత తిరిగి చెల్లిస్తారని తెలిపారు. వీసా, విమాన టిక్కెట్, పరీక్ష ఫీజులను ముందుగా అభ్యర్థులే భరించాలని, యజమాన్య నిబంధనలకు అనుగుణంగా వాటిని రీ–యింబర్స్ చేస్తారని తెలిపారు.

ముగిసిన ఆయేషా మీరా అవశేషాల అంత్యక్రియలు

- పటిష్ట భద్రత నడుమ విజయవాడ నుంచి తీసుకువచ్చిన సీబీఐ బృందం
- సీబీఐ, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఖననం

ఆయేషా మీరా అవశేషాలున్న పెట్టెకు ప్రార్థనలు చేస్తున్న ఆమె తండ్రి ఇక్బాల్ బాషా, ముస్లింలు

తెనాలిరూరల్: తెనాలికి చెందిన ఆయేషామీరా హత్య కేసును మూసివేసిన సీబీఐ కోర్టు దర్యాప్తు కోసం తన దగ్గరున్న ఆమె అవశేషాలను శుక్రవారం విజయవాడలో తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం అవశేషాలను తెనాలిలోని ఈద్గాలో గల ఆయేషా మీరా సమాధిలో అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు. అవశేషాలు తీసుకువస్తున్న కాన్వాయ్‌ను వీఎస్సార్ కళాశాల వద్ద నుంచి తోడ్కొని ఈద్గా మైదానానికి తీసుకువచ్చి వారి మతాచారం ప్రకారం అంత్యక్రియలు జరిపించారు. ఆయేషా మీరా హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆమె మృతదేహానికి 2019లో రెండో సారి పోస్టుమార్టం నిర్వహించిన సంగతి తెలిసిందే. తెనాలి చెంచుపేటలోని కబరస్తాన్‌లోని ఆయేషా సమాధిని తవ్వించి, కేసు దర్యాప్తుకు అవసరమవుతాయన్న భావనతో కింది దవడ ఎముక, ఉరోస్థి(స్టెర్నమ్), మోచేతి పైఎముక(హుమెరస్), పుర్రె ఎముకలను సేకరించి సీల్డు కవర్లు, బాక్సుల్లో భద్రపరచి, పరీక్షల కోసం హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ(సీఎఫ్ఎస్ఎల్)కి అప్పట్లో తరలించారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాల ఫోరెన్సిక్ నిపుణుల అభిప్రాయం తీసుకున్న అనంతరం ఆమె అవశేషాలను సీబీఐ కోర్టు ముందు ఉంచారు. అనంతరం ఈనెల 20న కేసును మూసివేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సీబీఐ దర్యాప్తు అధికారి, మృతురాలి తల్లిదండ్రులు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ ప్రకారం విజయవాడలోని సీబీఐ కోర్టుకు వెళ్లిన ఆయేషా మీరా తల్లిదండ్రులు షంషద్ బేగం, ఇక్బాల్ బాషాలకు వారి కుమార్తె అవశేషాలను అప్పగించారు. కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అధికారుల బృందం భారీ భద్రత నడుమ తెనాలికి తరలించారు. వీఎస్సార్ కాలేజి దగ్గర నుండి ప్రజలు, ఆయేషా బంధువులు, ముస్లింలు ర్యాలీగా అవశేషాలను చెంచుపేటలోని ఈద్గా మైదానానికి తీసుకువచ్చారు. ముస్లింల ఆచారం ప్రకారం మత పెద్దలు దువా నిర్వహించిన అనంతరం కబరస్తాన్‌లో అప్పటికే తవ్వించి ఉంచిన ఆయేషా సమాధిలో అవశేషాలను సీబీఐ, రెవిన్యూ అధికారుల సమక్షంలో ఖననం చేశారు. దారి పొడవునా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. డీఎస్పీ బి.జనార్ధనరావు, త్రీ టౌన్ సీఐ ఎస్.సాంబశివరావు, వన్ టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు బందోబస్తును పర్యవేక్షించారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ పంచనామా నిర్వహించారు.

మేం బతికుండగా ఆయేషా కేసు ముగియదు..

ఆయేషా అవశేషాలను ఖననం చేసిన అనంతరం ఆమె తండ్రి ఇక్బాల్ బాషా మీడియాతో మాట్లాడారు. ఆయేషా కేసు ముగిసిందంటున్నారని, తల్లిదండ్రులమైన తాము బతికి ఉన్నంత వరకు కేసు ముగియదన్నారు. ఆయేషాకు సీబీఐ, సిట్ అధికారులు అన్యాయం చేశారని ఆరోపించారు. కేసులో ఆధారాలు లేవంటున్నారని, దర్యాప్తు చేసిన అధికారులే ఆధారాలన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించాలని డిమాండ్ చేశారు. త్వరలో సీఎం చంద్రబాబునాయుడును కలుస్తామని, ఆయన ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడినప్పుడే ఆయేషా మీరా ఆత్మకు శాంతి కలుగుదుందని స్పష్టం చేశారు.

ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఏఎన్‌యూ పరిధిలో 2025 నవంబరులో జరిగిన ఎంబీఏ (హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్) మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను శుక్రవారం సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్షలకు మొత్తం 91 మంది హాజరు కాగా వారిలో 70 మంది ఉత్తీర్ణులయ్యారు. రీవాల్యేషన్‌కు మార్చి 9వ తేదీలోగా ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తును 10 తేదీలోగా పీజీ కోఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190 చెల్లించాలని తెలిపారు.

ఐజీ అరెస్టు వారంట్ వాయిదా

గుంటూరు లీగల్: శాసనసభ ఉపసభాపతి, నరసాపురం మాజీ ఎంపీ రఘురామకృష్ణంరాజు కేసులో నిందితుడిగా ఉన్న బిహార్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్టు వారంట్‌పై తీర్పు మార్చి రెండో తేదీకి వాయిదా వేసినట్లు స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం వెల్లడించినట్లు సమాచారం.

బ్యాంక్ ఆఫ్ బరోడా | గుంటూరు మెయిన్ బ్రాంచి (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

రాజీవ్ గాంధీ భవన్, హిందు కాలేజ్‌దగ్గర, గుంటూరు-522004, ఫోన్:0863-2220244, E-mail: GUNTUR@bankofbaroda.bank.in

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1 ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. మెస్సర్స్ ధన లక్ష్మి సిండికేట్, ప్రొప్రయిటర్: శ్రీ ముక్తా విజయ కుమార్, ఫ్యాక్టరీ చిరునామా: శ్రీ సాయి శ్రీ శ్రీనివాస జిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 19-9-176/బి, ప్లాట్ నెం. 255, రెవెన్యూ వార్డు నెం. 22, ఎన్. హెచ్-5, బొంతపాడు రోడ్డు, గుంటూరు-522003. 2. శ్రీ ముక్తా విజయ కుమార్, తండ్రి: ముక్తా సత్యనారాయణ, డోర్ నెం. 7-17-220, 2వ లైన్, శ్రీనగర్, గుంటూరు-522003. 3. శ్రీమతి ముక్తా పద్మావతి, భర్త: శ్రీ ముక్తా సత్యనారాయణ, డి. నెం. 1-113, అనంతవరప్పాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522017. 4. శ్రీ ముక్తా సత్యనారాయణ, తండ్రి: శ్రీ సాంబయ్య, డి.నెం. 1-113, అనంతవరప్పాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522017.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: రూ. 78,60,117.20 (అక్షరాలా డెబ్బై ఎనిమిది లక్షల అరవై వేల నూట పదిహేడు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) 31.03.2021 నాటికి + 01-04-2021 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే కలిపి రియలైజేషన్ వరకు.

స్థిరాస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 159లో మొత్తం విస్తీర్ణం ఎకరా 19-93 సెంట్లలలో ఎకరా 1-00 సెంట్లలలో మొత్తం 849.3/9 చదరపు గజములలో గల 499.3/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం 1. శ్రీమతి ముక్తా పద్మావతి, భర్త: ముక్తా సత్యనారాయణ, 2. శ్రీ ముక్తా విజయ కుమార్, తండ్రి: ముక్తా సత్యనారాయణ గార్ల పేరున కలదు. హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు-107.00 అడుగులు, పడమర: తియ్యగూర శేషి రెడ్డి గారు ఇతరులకు విక్రయించిన స్థలం - 42.00 అడుగులు, దక్షిణం: ఇతరుల ఆస్తి - 107.00 అడుగులు, ఉత్తరం: కన్నెగంటి పార్వతి గారి ఆస్తి - 42.00 అడుగులు ఈ హద్దులలో మొత్తం 849.3/9 చదరపు గజములలో నుండి కేవలం 499.3/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం మాత్రమే.

రిజర్వు ధర: రూ. 44,91,000/- | ధరావత్తు: రూ. 4,49,100/- | బిడ్ పెంపుదల: రూ. 1,00,000/-

ఈ-వేలం తేది & సమయం: 17-03-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు

వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 11-03-2026 నుండి 16.03.2026 వరకు, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్‌తో మాత్రమే)

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank. in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com సందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం. 0863-2220244, మొబైల్ నెం. 8977513906 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: గుంటూరు, తేది: 27.02.2026 — అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా - గుంటూరు బ్రాంచి (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

రాజీవ్‌గాంధీ భవన్, హిందూ కాలేజి దగ్గర, గుంటూరు. ఫోన్ : 0863-2220244 Mail: GUNTUR@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడింగ్ కంపెనీ తరుపున యజమాని: శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు, నివాసము: డోర్ నెం. 20-18-402/ఏ, 2వ లైను, డి.ఎస్. నగర్, ఏటుకూరు రోడ్, గుంటూరు- 522003, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు, నివాసము: డోర్ నెం. 20-18-402/ఏ, 2వ లైను, డి.ఎస్. నగర్, ఏటుకూరు రోడ్, గుంటూరు- 522003, ఆంధ్రప్రదేశ్, హామీదారు: శ్రీ ఇడపలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి: శ్రీ పోతురాజు, డి.నెం. 4-6-168/1, 1వ లైను, గణపతినగర్, సాయిబాబా రోడ్, రింగ్ రోడ్, గుంటూరు-522007. ఆంధ్రప్రదేశ్	ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైషి నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1 నందలి మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు పేరుతో గల 121 చ॥గ॥లు లేదా 101.16 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఆస్తి - 20'.00"అ॥లు, దక్షిణం: అలెక్సర్ రెడ్డికి చెందిన ఆస్తి-54'.05' అ॥లు, పడమర: 25 అడుగులు వెడల్పు గల రోడ్డు -20.00" అ॥లు, ఉత్తరం: యర్రబోయిన వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి - 54'.05" అ॥లు. ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైషి నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1 నందలి మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు పేరుతో గల 94 చ॥గ॥లు లేదా 78.59 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి.	తేది.09.08.2025 నాటికి రూ.32,55,851.73 (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఒక రూపాయలు మరియు పైసలు డబ్బై మూడు మాత్రమే) ప్లస్ ది.09.08.2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు కలుపుకొని మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	28-03-2026 మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర : ఆస్తి నెం.1 : రూ.13,06,000/- ఆస్తి నెం.2 : రూ.10,15,000/- ఆస్తి నెం.3 : రూ.12,31,000/- ధరావత్తు: ఆస్తి నెం.1 : రూ.1,30,600/- ఆస్తి నెం.2 : రూ.1,01,500/- ఆస్తి నెం.3 : రూ.1,23,100/- బిడ్ పెంపుదల: ఆస్తి నెం.1 : రూ.20,000/- ఆస్తి నెం.2 : రూ.20,000/- ఆస్తి నెం.3 : రూ.20,000/-	(భౌతిక) ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.	23.03.2026 నుండి 28.03.2026 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్ తో మాత్రమే)

దీనికి హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఆస్తి - 15.05"అ॥లు, దక్షిణం: యర్రబోయిన వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి-54'.05' అ॥లు, పడమర: 25 అడుగులు వెడల్పు గల రోడ్డు -15'.05" అ॥లు, ఉత్తరం: ఏసుగంటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి - 54'.05" అ॥లు.

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైషి నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1, సర్వే నెం.38/1ఎ, తరువాత ది.05-11-2020 నాటి గుంటూరు జి.ఎం.సి రీ-సర్వే 165626/202-21/జి3 నందు మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ ఇడపలపాటి వెంకటేశ్వరరావు పేరుతో గల 114 చ॥గ॥లు లేదా 95.31 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: బి.జి.టి. సంస్థ యొక్క స్థలం ఆస్తి - 16.09"అ॥లు, దక్షిణం: ఇడపలపాటి వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి-61'.00' అ॥లు, పడమర: 25 అడుగులు రోడ్డు -16'.09" అ॥లు, ఉత్తరం: బొల్లి వెంకయ్యకు చెందిన స్థలం ఆస్తి - 61'.06" అ॥లు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ : 0863-2220244, మొబైల్ నెం.: 8977513906 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది : 26-02-2026 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు నగరంపాలెం మెయిన్‌రోడ్ opp రిలయన్స్ స్మార్ట్ ముళ్ళపూడి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 304 అమ్మకమునకు కలదు. 9603053455, 9177399776 [SCA26011570]

HOUSE FOR SALE

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 91776 44898, 70933 21399. [O-820601]

■ గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్డులో వెస్ట్ ఫేసింగ్ 217 Sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. కాల్: 6302549602. [DA-43414]

PROPERTY FOR SALE

■ మంగళగిరి మం॥ నవులూరు గ్రా॥ 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్: 9920063735 [HA-21832]

PLOT FOR SALE

■ గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారా కోడూరు వెళ్లే రోడ్డుకి దగ్గర్లో, 30అ.రోడ్లు, ఫెన్సింగ్, ఎంట్రన్స్ గేట్లు. చ. గజం రూ. 13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192 [802120]

TO-LET COMMERCIAL

■ 3000చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు / హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి.రోడ్. ✆9394101244, 9390827957 [G-570]

SERVICES

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు లో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు.తీసుకుంటాం ✆ 83338 33368 [B-2683]

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071 [G-207]

WANTED

■ గుంటూరు అయుర్వేదిక్ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. స్త్రీ / పురుషులు కావలెను. 10th పాస్ జీతం: 15000/-వరకు+బోనస్. ✆ 94408 70099 [G-779346]

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM నర్సింగ్‌స్టాఫ్ Pharmacist అనుభవం కలిగిన M/F వారు మరియు ఆయా కావలెను. Accommodation సౌకర్యం కలదు. ✆ 799 7777 108 [G-779345]

■ మా సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- వరకు, పార్ట్ టైం సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 93904 03143 [G-779417]

■ ప్రముఖ కంపెనీ గుంటూరు నందు ఉచితంగా ఏ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేరు కొరకు శిక్షణ ఇవ్వబడును. సర్టిఫికెట్ & ఏ ప్రదేశంలో అయినా ఉద్యోగం కల్పించబడును. భోజనం & వసతి కలదు. ✆ 9701363586, 7382343839 [G-10606]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జీలు, లింగం: పురుషులు మాత్రమే, విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 22246 [G-6516]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జీస్ గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యాఅర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33320 [G-6518]

■ గుంటూరు సిటిలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 30సం॥ వయస్సు వారు కావలెను. 9177988077 [G-779416]

■ సెక్యూరిటీ గార్డ్స్ రాజధాని ఏరియాలలో అర్జెంటుగా కావలెను డ్యూ 12 గం Q. టెన్త్ పాస్ వ: 50 లోపు భోజనం+ రూమ్ సౌకర్యం. 94902 48039, 9490 380213 [B-802128]

■ మంగళగిరి ఏరియాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 15,000-3000 సంప్ర॥ 9121469383 [SCA26011888]

■ జయభారత్ సోలార్ కంపెనీ గుంటూరు కొరకు టెక్నీషియన్ కమ్ హెల్పర్, వాన్‌డ్రైవర్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 8499896093, 9392227337 [G-779344]

■ ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459 [G-1568]

■ Wanted Experienced Accountant in a company at Autonagar, Guntur. Salary Package Follows Experience. 9063183834 [G-3260]

■ నరసరావుపేటలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థి కారు డ్రైవర్‌గా కావలెను. నరసరావుపేట మరియు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9347313558 [G-258]

■ Lady Staff Wanted B.Tech/ MBA, Study Abroad Consultancy Salary upto 15k, Good Communication Skills Exp./ Freshers. 93819 85468 [G-399]

■ మందాడి, మాచర్ల, నాగార్జునసాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 14000/- సంప్ర: ✆ 7569673994 [G-10601]

■ స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పని చేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలి (వసతి కలదు) ఆయమ్మలు కావలెను. ✆ 81214 00100 [G-1899]

■ Wanted Lady Telecallers,Age:25+, Salary: 10k,Timing 10:00 a.m - 6:00 p.m. and recovery executives part time or full time Guntur Locals only Cont: 9480419685, 8121502699 [G-208]

■ బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 9398991579 [G-578]

■ LTD కంపెనీల్లో రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్ అడ్మిన్, HR అసిస్టెంట్స్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్, జీ: 10-30వేలు. Ph: 79939 76590 [G-10455]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91546 93478 [G-6513]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429 [G-6511]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యాఅర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33329 [G-6509]

■ గుంటూరు సిటిలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665 [G-779415]

■ మంగళగిరి DGP office సమీపంలో పని చేయుటకు సెక్యూరిటి guards కావలెను. జీ: 10000/- , pf & esi [illegible] 10th ,age :45 below ✆ 88014 97437 [B-517]

■ తాడేపల్లి ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సెక్యూరిటీ గార్డ్స్ & ఆయాలు కావలెను ✆ 8247 66 22 99. 9866614236 [D-802126]

■ చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు సిగరెట్, ఫుడ్ సేల్స్‌మెన్స్ డెలివరీ బాయ్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. చీరాల వారికి ప్రాధాన్యం ✆ 95736 75527 [O-820602]

■ ఏ.పీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారిగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ఫోన్: 9246363624. ఇమెయిల్ : jobsimfl@gmail.com [HA-1129]

సాక్షి క్లాసిఫైడ్స్ — గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు) | ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం | ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి — గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.